## 15లోపు పెండింగ్ ఈ చలాన్లు చెల్లించాలి
### -సీపీ అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాదారులకు ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించిందని ఈనెల 15లోపు పెండింగ్ చాలన్లు చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని సీపీ డా॥అనురాధ తెలిపారు. ఈ చాలన్ డబ్బులు పెండింగ్ ఉన్న వాహనాదారులు అన్‌లైన్‌నే పెండింగ్ చాలాన్ డబ్బులు చెల్లించాలన్నారు. ఈ చాలన్ సిస్టమ్ ద్వారా అన్ని పెండింగ్ చాలన్‌లు చెల్లించాలన్నారు. ద్విచక్ర వాహనాలకు 80 శాతం రాయితీ, అర్టీసి బస్సులు, అటోలకు, తోపుడు బండ్లపై 90 శాతం, నాలుగు చక్రాల వాహనాలకు, లారీలకు, భారీ వాహనాలకు 60 శాతం రాయితీ కల్పించడం జరిగిందన్నారు. 15వ తేదీలోపు పెండింగ్ ఈ చాలన్ డబ్బులు చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని లేని యెడల 15 తరా ్వత జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఈ చాలన్ పెండింగ్ వాహనాలను గుర్తించి పెండింగ్ ఉన్న మొత్తం డబ్బులు వసూలు చేయడం జరుగుతుందన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

**జోగిపేట, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**
విద్యుత్ షాక్‌తో ఓ వివాహిత మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మాసాన్‌పల్లిలో ఆదివారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరలు ఇలా ఉన్నాయి. మాసాన్‌పల్లికి చెందిన బంటు పవిత్ర(22) ఇంట్లో వాటర్ హీటర్‌తో నీటిని వేడిచేసుకొని స్నానం చేసుకుంది. హీటర్ ఆఫ్‌చేసి వేడినీటిని స్నానం చేసుకునేందుకు పోసుకున్నప్పటికీ మళ్లీ హీటర్ స్విచ్ ఆన్‌చేసి ఉంచింది. స్నానం చేసిన అనంతరం పచ్చిబట్టలతో ఉన్న ఆమెకు ఆన్‌చేసి ఉన్న హీటర్‌కు తగలటంతో విద్యుత్ షాక్‌కు గురైంది. దీంతో ఆమెను ఆసుపత్రికి తీసుకువచ్చేలోపే మృతిచెందింది. పవిత్రకు కేవలం 11 నెలల క్రితమే వివాహం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి మృతురాలి తల్లి నర్ర సుశీల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జోగిపేట ఎస్ఐ అరున్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

## అధికారుల తీరుపై గ్రామస్తుల అసంతృప్తి



కూల్చి వేసిన షెడ్డు

**బెజ్జంకి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని గూడెం గ్రామంలో సర్వేనంబరు 321లో గల ప్రభుత్వ భూమిలో గత 30 యేండ్లుగా స్థానికంగా ఉన్న కొంత మంది యాదవులు, ఇతర కులస్థులు పశువుల పాకాలు, గొర్ల పాకాలు ఏర్పాటు చేసుకున్నామని శనివారం మధ్యాహ్నం ఎలాంటి సమాచారం లేకుండా స్థానిక నాయకులు, అధికారులు జేసీబీ సహాయంతో పశువుల, గొర్ల పాకాలను ధ్వంసం చేసి పూర్తిగా నేల మట్టం చేశారని దీంతో ఒక్కో కుటుంబానికి లక్ష నుంచి రెండు లక్షల అస్తి నష్టం వాటిల్లిందని గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఫంక్షణ్ హాల్ నిర్మాణం నిమిత్తం ప్రభుత్వ భూమిని గుర్తించి కొంత వరకు స్వాధీనం చేసుకున్నారని ఇండ్లు, పశువుల పాకాల స్థలాన్ని వదిలేయాలని తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎవరు లేని సమయంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పశువుల పాకాలను ధ్వంసం చేసిన అధికారులపై ప్రభుత్వం చట్ట పరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే డా॥ కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించ తమకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.

## బీఆర్ఎస్ పతనాన్ని సిద్ధిపేట నుంచే ప్రారంభిద్దాం
### - 6న సిద్దిపేటలో మంత్రుల, రాష్ట్ర నాయకుల పర్యటన
### -నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ



విలేకరులతో మాట్లాడుతున్న నియోజకవర్గం ఇంచార్జి హరికృష్ణ

**సిద్ధిపేట రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**
రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలో అదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. సిద్దిపేట నుంచి టిఆర్ఎస్‌గా అవతరించి బిఆర్ఎస్‌గా మారిన అ పార్టీని ఇక్కడి నుంచే పతనం చేద్దామన్నారు. ఈనెల 6న సిద్దిపేటకు టిపిసిసి ఇంచార్జి దీపాదాస్ మున్షి, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు పర్యటించడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఈ పర్యటన నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు 10 యేండ్ల పాటు కెసిఅర్‌కు అవకాశం ఇస్తే అప్పుల కుప్ప చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అరు గ్యారెంటీలను సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేసి అర్హులైన పేదలకు అందించడం జరుగుతుందన్నారు. పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు 9వ వార్డులో పార్టీ జెండా అవిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే మెడికల్ కాలేజీ సమీపంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయానికి భూమి పూజ చేస్తారని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు సతీష్‌గౌడ్,కలిము, మున్నా, వాహబ్,మెరుగు రాజు పాల్గొన్నారు.

## తెలంగాణలో నిర్వీర్యమైన విద్యారంగం
### -ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలి
### -11, 12వ తేదీల్లో ఖమ్మంలో రాష్ట్ర మహాసభలు
### -టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్




విద్యా సదస్సులో మాట్లాడుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:**
కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం మొత్తం నిర్వీర్యం అయిందని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ విమర్శించారు. ఆదివారం మెదక్ పట్టణంలోని ద్వారక గార్డెన్స్‌లో టీపీటీఎఫ్ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు విద్యా వాలంటీర్లను నియమించాలన్నారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచేందుకు కనీసం స్కావెంజర్లు కూడా లేకపోవడం దారణమన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కొంచెం స్వేచ్ఛ వచ్చినట్లు అయిందని, జీవో 317, సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. నాణ్యమైన విద్య కొందరికే అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినప్పటికీ వాటిలో సౌకర్యాలు కల్పించకపోగా ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. విద్యార్థుల సామాజిక స్థితిగతులు తెలుసుకోకుండా ఫలితాలు రావడం లేదని టీచర్లపై నెట్టేయడం తగదన్నారు. గత ప్రభుత్వం విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం 15 శాతం నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, గత ప్రభుత్వాల మాదిరిగా విద్యారంగంపై ని ర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. మార్చి 30వ తేదీ వరకు టీచర్ల పెండింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 11, 12వ తేదీల్లో ఖమ్మంలో జరిగే టీపీటీఎఫన రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, రవీందర్, మాజీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా నోడల్ అధికారి సుదర్శన్‌మూర్తి, ఎంఈవో నీలకంఠం, అడిట్ కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయ దర్శిని శశిధర్, ముత్యాలు, రామచంద్రం, జిల్లా నాయకులు యాదగిరి, హీరాలాల్, సురేందర్, గోపాల్ నాయక్, నజీరుద్దీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సన్నిధిలో ప్రముఖులు

### -కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు
### -తరలి వచ్చిన భక్త జనం
### -శివసత్తుల శిగాలు, పోతారాజుల విన్యాసలతో కిటకిటలాడిన ఆలయం



భక్తులతో నిండిపోయిన స్వామి వారి సన్నిధి

**కొమురవెల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అలయం కిటకిటలాడింది. అలాగే పలువురు ఎమ్మెల్యేలు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు వేకువ జామున లేచి కోనేటిలో స్నానాలు చేసి పట్నాల బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. గుట్టపై ఉన్న ఎల్లమ్మకు ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అలయం బండారు మామైంది. శివసత్తుల, పోతారాజుల విన్యాసాలతో అలయం కలకలాడింది. భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అలయ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

**కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు**
మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామిని ఎమ్మెల్యేలు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, పద్మారావుగౌడ్‌లు కుటుంబ సమేతంగా వచ్చి స్వామి వారిని దర్శి ంచుకున్నారు. ఎమ్మెల్యేలకు అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు.

**స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఐలయ్య**
అలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ మండపంలో పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మల్లన్న అలయం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. స్వామి వారి అలయంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని భక్తులు ఇబ్బందులు పడుతున్నారని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖతో మాట్లాడి స్వామి అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అయన వెంట అలయ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, అలయ డైరెక్టర్లు మేడికుంట శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, వీరభద్రప్ప, అల్లం శ్రీనివాస్, చిరుముల్ల నర్సింలు, ఎంపిటిసి లింగపల్లి కవితా కనకరాజు, కొయ్యడ రాజమణి శ్రీనివాస్, నాయకులు తిప్పారం కనకయ్య, చంద్రం, విజయ్ ఉన్నారు.



పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

## ఎల్‌వోసీని అందజేసిన ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని శెట్టిపల్లి కలాన్ గ్రామానికి చెందిన బి. కీర్తన ఆరోగ్యం క్షీణించడంతో ఆమె అత్యవసర చికిత్స నిమిత్తం 1 లక్షా 50 వేల రూపాయల ఎల్‌వోసీని ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ముషీరాబాద్‌లోని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎల్‌వోసీని అందజేశారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ప్యాకింగ్ ప్రొడక్ట్స్ కంపెనీలో అగ్ని ప్రమాదం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

**వెల్దుర్తి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మాసాయిపేటలోని శ్రీ లక్ష్మీ గణపతి ప్యాకింగ్ ప్రొడక్ట్స్ కంపెనీలో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు.

## సైకిల్ మోటారును ఢీకొన్న కారు..ఒకరి మృతి

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
నోవోసెల్ కర్మాగారంలో విధులు నిర్వహించేందుకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని కారు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బీరంగూడ కమాన్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... అమీన్‌పూర్ భవానిపురంకు చెందిన మహ్మద్ అమీర్ (27) ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో ఉదయం 8 గంటల ప్రాంతంలో బీరంగూడ కమాన్ వద్ద యూ టర్న్ వద్ద రోడ్డును దాటుతున్న క్రమంలో పటాన్‌చెరు నుంచి లింగంపల్లి వైపు ఫార్చ్యూన్ కారు (టిఎస్ 07 ఈఎఫ్ 1818) అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొందన్నారు. ప్రమాదంలో గాయాలకు గురైన మహ్మద్ అమీర్‌ను పనేసియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించిన మెరుగైన చికిత్స కొరకు కొండాపూర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మహ్మద్ అమీర్ చికిత్స అందుకుంటూ కానరానిలోకాలకు వెళ్లిపోయాడని పేర్కొన్నారు.మృతుని తమ్ముడు మహ్మద్ అర్మాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామచంద్రాపురం పోలీసులు పేర్కొన్నారు.



కారు ఢీకొన్న సంఘటనలో నుజ్జునుజ్జయిన ద్విచక్ర వాహనం

## మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌ను అభినందించిన హరీష్‌రావు

**నర్సాపూర్,ఫిబ్రవరి 4.ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి తో కలిసి శుభాకాంక్షలు తెలిపి మొక్కను అందజేసి అబినందించారు. ఆదివారం హైద్రాబాద్‌లో ని ఆయన నివాసంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు నర్సాపూర్ బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కళిశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు అబినందించడం జరిగింది. ఈసందర్భంగా మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక ఉద్యమ నాయకునిగా అశోక్ గౌడ్ ఎన్నో రాస్తారోకోలు, బందులు, సకల జనుల సమ్మెలో పాల్గొన్నారన్నారు. అంతేగాక నర్సాపూర్ రెవెన్యు డివిజన్ కోసం అందిరిని కలుపుకొని ముందుండి నడిపించిన నాయకుడు అశోక్‌గౌడ్ అన్నారు. ఈమేరకు అశోక్‌గౌడ్ పై పూర్తి నమ్మకం ఉందని ఆయన అధ్వర్యంలో నర్సాపూర్‌మున్సిపాలిటీ అన్నివిదాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే సునీతారెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మాజీ జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, బిఆర్ఎస్ నాయకులు సింగాయిపల్లి గోపి,పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి,కౌన్సిలర్ రావంచందర్, నాయకులు కుమ్మరి నాగేశ్, బాల్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, దావూద్ ఖాన్. జ్ఞానేశ్వర్ గుప్త, సాగర్, శ్రీకాంత్, ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన అశోక్‌గౌడ్‌ను అబినందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు ,ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

## భక్తులతో సందడిగా మారిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:**
తెలంగాణ రా ష్ట్రంలోని మెదక్ జిల్లాలో రెండవ అతి పెద్ద జాతరగా పేరు గాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లికి నిజ శ్రావణ మాసం పురస్కారించుకొని ప్రత్యేక పూజలు జరిపించి, తమ మొక్కులు తీర్చుకొవడానికి ఆదివారం నాడు ఉదయం నుండి ఆలయం వద్ద భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు దినం ఉన్నందున ఉదయం నుండి పలువురు ప్రభుత్వ ఉద్యోగస్థులు సైతం తమ కుటుంబ సమేతం తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయాన్నికి పెద్ద ఎత్తున తరలివస్తు_న్నారు. ఆలయ ఈఓ మోహన్ రెడ్డి, ఆలయ చైర్మెన్ తాళ్ల గోపాల్ రెడ్డి, ప్రధాన ఆర్చకులు శివప్పలు శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం చేసి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించగా భక్తులు ఒడి బియ్యం పోసి, ప్రత్యేక పూజలు నిర వ్రహించి, తమ మొక్కులను తీర్చుకొవడానికి పెద్ద సంఖ్యలో హాజరైనారు. భక్తులు శివసత్తుల విన్యాసాల నడుమ భక్తులు బోనాలను డప్పు చప్పులతో ఆలయం చుట్టు ఊరేగించి, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మ వారికి బోనం నైవేద్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఓ బి. మోహన్ రెడ్డి తన సిబ్బంది సహాకారంతో గర్భ గుడిలోకి భక్తులకు దర్శినం కల్పించారు. అలాగే ఆలయంకు విచ్చేసిన భక్తులకు ఏలాంటి ఆసౌర్యాలు కల్గకుండ ఈఓ తన సిబ్బందితో మౌళిక వసతులు కల్పించారు. భక్తులకు ఆలయం ప్రాంగణంలో త్రాగునీటి సౌకర్యాలను అక్కడక్కడ ఏర్పాటు చేయడం వలన నీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఈఓ తెలిపారు. ఆలయ అభివృద్ధికి గాను దాతలు స్వచ్ఛందంగా విరాళాలను సమర్పించుకొవటానికి ముందుకు రావాలని ఈఓ విజ్ఞప్తి చేశారు. ఏది ఏమైనా రానున్న రోజుల్లో తునికి శ్రీ నల్ల పోచమ్మకు చాల పెద్ద ఎత్తున భక్తులు సందర్శించిడంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు వచ్చే అవకాశాం లేక పోలేదని ఈఓ మోహన్ రెడ్డి ధీమ వ్యక్తం చేశారు. ఈ కార ్యక్రమంలో వీరితో పాటు ఆలయం జూనియర్ ఆసిస్టెంట్ వేంకట్ రెడ్డి, ఆలయ ప్రధాన ఆర్చకులు శివప్ప, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.



తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

# ఘనంగా పద్మశాలీల వనభోజనాలు



పద్మశాలి వన భోజన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ

**జహీరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 29వ వన భోజన కార్యక్రమాన్ని పద్మశాలి భవన్ ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆజీ మంత్రి ఏ చంద్రశేఖర్, మాజీ శాసన మండలి సభ్యులు ఆర్ సత్యనారాయణ, న్యాయమూర్తి నామాల అశోక్, మండల పరిషత్ అధ్యక్షులు గిరిధర్‌రెడ్లి, డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డిలు హాజరై వన భోజనాలు చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులు ఆర్ సత్యనారాయణ, చంద్రశేకర్, ఉజ్వల్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలు మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక రంగాల్లో ప్రభుత్వ సహకారం అందుకుంటూ గొప్పగా ఎదగాల్సి న అవసరం ప్రతి పద్మశాలిపై ఉందన్నారు. పద్మశాలీల ఎదుగుదలకు తన వంతు సహకారం అందిస్తానని మాజీ మంత్రి చంద్రశేఖర్ అన్నారు. పద్మశాలీల కుటుంబాల వివరాలను సేకరించి కంప్యూటర్లో నిక్షప్తం చేయాలని బాధ్యులకు మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ సూచించారు. న్యాయాధికారి అశోక్ మాట్లాడుతూ న్యాయ విద్యను అందుకోవడంలో పద్మశాలీలు వెనుకంజలో ఉన్నారని, న్యాయ విద్యపై ఆసక్తి ఉన్న వారికి తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం క్యావరనగ సభ్యులు పట్టణ మాజీ అధ్యక్షులు డాక్టర్ సోమ చంద్రశేఖర్, న్యాయవాదులు కరదాస్ పవన్, మాశెట్టి జగదీశ్, పి రాములు నేత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డం నాందేశ్, కర్దాస్ మనోహర్, బండారి సుదర్శన్, బండారి మంత్రి వీరేశం, అర్జున్, కనుకుంట్ల నర్సింలు, ఒగ్గు విఠల్, గుండ్ల మల్లన్న, పగడ శ్రీనివాస్, గూడ జగన్, సగం విఠల్, కొడపాక నారాజు, గుజ్జరి రాందాస్, కొండ శివరాజ్, గడ్డం పాండు, కొప్పెర లక్ష్మణ్, సగం శ్రీను, మరెల్లి వెంకటయ్యా, అప్పం శ్రీనివాసన, గంజి మంజులత, గద్దె వెంకటేశం తదిరులు పాల్గొన్నారు.



పద్మశాలి వనభోజనాలకు హాజరైన పద్మశాలీలు

## రజక సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

**కోహెడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త**

కోహెడ మండల రజక సంఘం నూతన అధ్యక్షునిగా మండలంలోని వింజపల్లి గ్రామానికి చెందిన నంగునూరి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం కోహెడ మండల కేంద్రంలో జరిగిన మండల రజక సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా జలిగం రాజయ్య,కార్యదర్శిగా బస్వరాజు రాకేష్,కోశాధికారిగా సముద్రాల గ్రామానికి చెందిన ఉప్పరపెల్లి రాజు,సలహాదారులుగా గడ్డం ఎల్లయ్య, సంఘం గౌరవ అధ్యక్షునిగా జాలిగం చంద్రయ్యతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధి ఈశ్వర్‌కు సత్కారం



ఈశ్వర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**అక్కన్నపేట,ఫిబ్రవరి4,ప్రభాతవార్త**

అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధి నారదాసు ఈశ్వర్ గణతంత్ర్య దినోత్స వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి అన్నారు.ఈ మేరకు జనవరి 26వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోటపై ప్రభుత్వం నిర్వహించిన గణతంత్ర వేడుకలకు తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో కృషి చేసిన పలువురిని ప్రభుత్వం ఎంపిక చేసింది.ఈ నేపధ్యంలో నారదాసు ఈశ్వర్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ రంగంతో పాటు మత్స్యకార,రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటులలో విశేషంగా కృషి చేస్తున్న తరుణంలో ఆయన సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ద్వార ఢిల్లీలో జరిగే గణతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానం అందించగా కార్యక్రమానికి హాజరై తిరగివచ్చిన ఈశ్వర్‌ను సంజీవరెడ్డి గ్రామస్థులతో కలసి ఘనంగా సన్మానించారు.సన్మానించిన వారిలో మాజీ సర్పంచ్ కాశబోయిన ఎల్లయ్య,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,బాలయ్య,వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన అందించడంలో రేవంత్‌రెడ్డికి తిరుగులేదు

**-యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్**



విలేకరులతో మాట్లాడుతున్న సర్దార్‌ఖాన్

**గజ్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల కాలంలోపే ప్రజా పాలన అందించిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కానీ, ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుతం కానీ మహిళలను గౌరవించలేదని, మొదటి ఐదు సంవత్సరాలు మహిళా మంత్రులు లేకుండా పాలించారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతను సాధించడానికి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే దానిని ఓర్వలేకఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారన్నారు. యావత్ మహిళా లోకం గమనిస్తుందని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ నాయకులపై మహి ళలు తిరగబడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు కొడకండ్ల బాలు, బాలాగౌడ్, డప్పు గణేష్, సమీర్, అజీమ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులు

**గజ్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):**

ఇన్స్పైర్ మనక్ 2022-23 ప్రదర్శనలో భాగంగా డిసెంబర్ 31 నుండి జనవరి 18 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నుండి 156 ప్రాజెక్టు ప్రదర్శనలో పాల్గొనగా ఇందులో 15 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయని, ఇందులో గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామ ఉన్నత పాఠశాల నుండి రెండు ప్రాజెక్టులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుగుణాకర్, గైడ్ టీచర్ హాఫీజ్ లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిలో పదవ తరగతి చదువుతున్న బి.రాకేష్, ఎం.లక్ష్మీనర్సింహ్మాగౌడ్‌లు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, డీఈఓ శ్రీనివాస్‌రెడ్డిలు అభినందించినట్లు వారు తెలిపారు.

## క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుందాం : రామకోటి రామరాజు




సబ్బుబిల్లపై రామరాజు చిత్రించిన క్యాన్సర్ చిత్రం

**గజ్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):**

అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సబ్బుబిళ్ల మీద క్యాన్సర్ చిత్రాన్ని చిత్రించి తమ సందేశాన్ని అందించినట్లు శ్రీ రామకోటి భక్త సమాజం అధ్యక్షుడు, రాష్ట్ర స్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. ఆదివారం తన నివాసంలో సబ్బు బిళ్లపై క్యాన్సర్ చిత్ర పటాన్ని చిత్రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు మనిషి జీవన శైలిలో అనేక మార్పులు వస్తున్నాయని, ఆ మార్పులకు తగ్గట్టు కొత్త కొత్త రోగాలు కూడా వెలుగులోకి వస్తున్నాయన్నారు. రోగం కన్నా అవగాహన ముఖ్యమని అన్నారు. క్యాన్సర్ వస్తే ఎవరూ భయపడకుండా మొదట్లోనే చికిత్స పొందితే బాగుంటుందన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన నాచగిరి క్షేత్రం

**వర్గల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణాధికారి అన్నపూర్ణ ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

# పేద స్వర్ణకార కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి

**-జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పూనారవి, సుంకోజు దామోదర్**




స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకోజు దామోదర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

స్వర్ణకార వృత్తినే నమ్ముకొని బ్రతుకున్న నిరుపేద స్వర్ణకార కుటుంబాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మెదక్ జిల్లా స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూనా రవి, సుంకోజు దామోదర్‌చారిలు కోరారు. ఆదివారం నాడు స్వర్ణకార సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం రామాయంపేట పట్టణ స్వర్ణకార సంఘ భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణకార వృత్తిమీద ఆధారపడి బ్రతుకుతున్నటువంటి కార్మికులను గత ప్రభుత్వం ఆదుకోకపోగా, వాగ్దానాలు మర్చిపోవడం జరిగిందన్నారు. కావున ప్రస్తుత ప్రజా ప్రభుత్వమైనటువంటి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాలాంటి విశ్వకర్మ జాతి కార్మికులకు పనిచేసుకొనే స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలలో మాలాంటి నిరుపేద కుటుంబాలకు చెందినటువంటి వారికి అవకాశం కల్పించి తద్వారా ప్రభుత్వ రుణాలు మంజూరు చేస్తూ కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్నటువంటి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా కార్పోరేట్ వ్యవస్థ నుండి పనిమీద ఆధారపడ నటువంటి నిరుపేద కుటుంబాలైనటువంటి స్వర్ణకారకుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు సరాఫ్ సతీష్ చారి, రామాయంపేట పట్టణ అధ్యక్షులు ఎల్ది లక్ష్మీనారాయణచారి, గుడికందుల రవిచారి, కిరణ్‌చారి, గౌరవ మాజీ అధ్యక్షులు కిష్టాపురం సురేందర్‌చారి, ముకుందం చారి, సరాఫ్ ప్రశాంత్ చారి, వేణు చారి, రమేష్ చారి, చేగుంట దాసోజు బ్రహ్మం చారి, మెదక్ పట్టణ అధ్యక్షులు చదువుల రమేష్ చారి, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నోజు వెంకటస్వామి, కిష్టాపురం రామకృష్ణచారి, నెమలి శ్రీనివాస్‌చారి, మెదక్ జ్యువెల్లర్స్ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, జిల్లా నాయకులు జెవెల్ శ్రీనివాస్‌చారి, లక్ష్మణ్‌చారి, వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మనిషికి మరో జన్మనిస్తుంది : డిసిసి మెంబర్ లింగమూర్తి



రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకుల దృశ్యం

**హుస్నాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త**

మనిషికి తల్లితండ్రులు జన్మనిస్తే రక్తదానం చేసే వ్యక్తి పునర్‌జన్మ ఇచ్చినట్టని డిసిసి మెంబర్ కేడం లింగమూర్తి అన్నారు.ఆదివారం అంతర్జాతాయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 24/7 రక్త దాతల అసోసియోషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు వంద మంది ఔత్సాహితులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కేడం లింగమూర్తి మాట్లాడుతూ ఒక ఆపరేషన్ కావాలంటే రక్తం అనేది అత్యవసరమని,రక్తదానం చేయడం ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు.ముఖ్యంగా యువత దావత్‌ల పేరుతో వృథ్ధ కార్యక్రమాలు చేయకుండా సమాజం కోసం రక్తదానం చేద్దామనే ఆలోచనతో ఉండాలన్నారు.ప్రతీ ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల మంచిదని వైద్యులు తెలుపుతున్నారన్నారు.రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి,హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ కృషితో హుస్నాబాద్‌లో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.అనంతరం 58సార్లు రక్తదానం చేసిన పారిశుధ్య కార్మికుడు శ్రీకాంత్‌ను 24/7 రక్తదాతల సభ్యులను వారు అభినందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ రమాదేవి సందర్శించి ఆర్గనేజర్ సభ్యులు ఇల్లందుల అజయ్,గట్టు సాయికృష్ణ,పిన్న రమేష్,సావుల హరిప్రసాద్,గుగులోతు రఘుపతి,ఎనగందుల కమల హాసన్‌లను అభినందించారు.ఈ శిబిరం నిర్వహించిన సభ్యులకు శ్రీ సరస్వతి మేధా అకాడమి సభ్యులు గాదర్ల కిరణ్‌కుమార్,గుత్తికొండ వేణుమాదవ్,శివప్రసాద్‌లు వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జెఎసి కోకన్వీర్ మేకల వీరన్నయాదవ్,సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిత్తారి రవిందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ,సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి,నాయకులు బంక చందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులో రాణించాలి : ఏసిపి రమేష్




కార్యక్రమంలో మాట్లాడుతున్న గజ్వేల్ ఏసిపి రమేష్

**గజ్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):**

విద్యార్థి దశ నుండే విద్యార్థులకు లోకజ్ఞానం కలిగి ఉండాలని, విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని గజ్వేల్ డివిజన్ ఏసిపి రమేష్ పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో శనివారం రాత్రి శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 16వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసిపి రమేష్, శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ చైర్మన్ అశోక్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మిలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గజ్వేల్ ఏసిపి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యమన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి కృష్ణ, సునీత, ఉపాధ్యాయులు పద్మ, సుమతి, శివాజీ, స్వప్న, పల్లవి, లత, సవిత, భాగ్యలక్ష్మి, భారతి, సరళ, మంగ, సరిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మారుతీనగర్‌కాలనీ కార్యవర్గం ఎన్నిక..సన్మానం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ మారుతీ నగర్‌కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. కాలనీ సభ్యులు సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. మారుతీనగర్ కాలనీ అధ్యక్షులుగా దయాకర్, ఉపాధ్యక్షులుగా బిక్షపతి, కె.రామకృష్ణ, ప్రధానకార్యదర్శిగా అశోక్, సంయుక్త కార్యదర్శులుగా రాజ్‌కుమార్, సంజీవ, కోశాధికారిగా ప్రవీణ్‌కుమార్, సలహాదారులుగా రమేశ్‌గౌడ్, కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, లంబ శ్రీనివాస్‌లు ఎంపిక అయ్యారు. ఈసమావేశంలో వెంకట్ రాంరెడ్డి, రాజు, శ్రీరాములు, సాయిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణయాదవ్, కిరణ్‌కుమార్, సిప్రైలెట్, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్‌లు విచ్చేసి నూతన కమిటీ అధ్యక్షులు దయాకర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని తమ వంతు సహకారం ఉంటుందని వారు తెలిపారు.

## ఏయూ ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణ పూర్తి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు శిక్షణ పూర్తి చేశారు. ఏయూకు చెందిన 26 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు 2 సంవత్సరాల పాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని ప్రాక్టికల్ పరీక్షలు ఇచ్చారు. సికింద్రాబాద్‌లోని బైసన్ మైదానంలో శనివారం ఎన్‌సీసీ క్యాడెట్లు తమ బి సర్టిఫికేట్ ప్రాక్టికల్ పరీక్షలకు హజరయ్యారు. ఏయూ ఎన్‌సీసీ సీటిఓ డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ క్యాడెట్లను అభినందించి మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు భవిష్యత్‌లో మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు.

## మూడు దేవాలయాల పునర్నిర్మాణ పనులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో మూడు దేవాలయాల పునర్నిర్మాణ పనులు చేపట్టారు. శ్రీశ్రీశ్రీ మహంకాళీ, పోచమ్మ, మైసమ్మ అమ్మవార్ల ఆలయాలు చిన్నగా ఉండగా అభివృద్ధి చేయాలని నిర్ణయించి పునర్నిర్మాణ పనులు చేస్తున్నారు. ఆదివారం అమ్మవార్ల విగ్రహాలను తొలగించి కొత్త మందిరంలో పునప్రతిష్ట చేసే కార్యక్రమంలో భాగంగా నిర్వహకులు పూజలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మ న్ పలుగుల మాధవరెడ్డిలు పూజల్లో పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఎంతో భక్తితో కొలిచే ముగ్గురమ్మల దేవాలయాలను పునర్నిర్మాణం చేసి అభివృద్ధి చేసేందుకు అందరూ కలిసి కృషి చేద్దామని వారు పేర్కొన్నారు.

## ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు

**ఆమనగల్లు, ఫిబ్రవరి04, ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగస్థునికి నిర్ణీత గడువు తరువాత పదవి విరమణ పరిపాటేనని, కానీ వారు చేసిన ఉత్తమ సేవలకు ప్రజలలో మాత్రం స్థిరంగా నిలిచిపోతుందని యువజన సంఘాల ఐక్య వేదిక ప్రతినిధి విజయ్‌రాథోడ్ అన్నారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా నుండి మొదటి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పత్యానాయక్ పదవి విరమణ చేశారు. బ్యాంక్ ఉద్యోగిగా సేవలు ప్రారంభించి అంచలంచెలుగా ఉన్నత స్థానానికి చేరుకుని నేడు పదవి విరమణ చేయడం గర్వకారణమని విజయ్‌రాథోడ్‌తోపాటు పలువురులు అభినందించారు. ఈసందర్భంగా వారు పత్యానాయక్ దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మేడిగడ్డ తండాకు చెందిన పలువురులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఉత్సవాలను జయప్రదం చేయండి

**గిరిజన సంఘాల నేత రవిందర్‌నాయక్**

**ఆమనగల్లు, ఫిబ్రవరి04, ప్రభాతవార్త:** గిరిజన ఆరాధ్య ధైవం సంతూ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గిరిజన సంఘాలు ఏకాభిప్రాయం నిర్ణయించినట్లు గిరిజన సంఘాల రాష్ట్ర ప్రతినిధి, మేడిగడ్డ తండా నాయక్ రవిందర్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలో మహారాజ్ జయంతి ఉత్సవాలపై సన్నాహాక సమావేశం నిర్వహించారు. వివిధ గ్రామాల గిరిజన సంఘాల నేతలు హాజరైనారు. ఈసందర్భంగా సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణపై చర్చించి ఏకాభిప్రాయం నిర్ణయించారు.ఉత్సవాల నిర్వహణను గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా,అన్ని గిరిజన సంఘాలు,గిరిజన ప్రజానీకం పెద్దఎత్తున హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సర్దార్ పాపన్నకు 43వ వారం పూలమాళ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బహుజనుల అణచివేత నుంచి విముక్తి కల్గించిన సర్దార్ పాపన్న పోరాటస్ఫూర్తి ఆదర్శప్రాయమని ఘట్‌కేసర్ మాజీ వార్డుసభ్యురాలు అబ్బగోని మీనా ఆనంద్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పాపన్న చౌరస్తాలోని స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి ఆదివారం 43వ వారం పూలమాళ కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ పంచాయతీ మాజీ వార్డుసభ్యురాలు అబ్బగోని మీనా ఆనంద్‌గౌడ్ విచ్చేసి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పాపన్న అందించిన సేవలను వారు కొనియాడారు.

**అనారోగ్య సమస్యల పట్ల అవగాహన పెంచుకుంటే**

# వ్యాధులకు దూరంగా ఉండవచ్చు

**మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**



దెబ్బడగూడలో ఉచిత వైద్యశిబిరంలో రోగులకు ఉచితంగా మందుల పంపిణీ చేస్తున్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నాయకులు

**కందుకూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అనందమ య జీవితాన్ని సాదిస్తారని ప్రగతి బాటలో పయనిస్తారని మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిదిలోని దెబ్బడగూడ గ్రామంలో జస్టిస్ కొండా మాదవరెడ్డి ఫౌడేషన్ అద్వర్యంలో జరిగిన ఉచితవైద్య శిబిరాన్ని స్తానిక ఎంపిపి మందజ్యోతిపాండు, ఎంపిటిసి ఎల్మటి లక్ష్మీదేవేందర్‌రెడ్డిలతో కలసి ప్రారంబించారు. ఈ సందర్బంగా ప్రజలకు అనేక రకాల వ్యాదులపై వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు స్కానింగ్‌లు ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు అనారోగ్య సమస్యలపైన అవగాహన లేకపోవడం ఆర్థిక ఇబ్బందుల ప్రభావం వలన వ్యాది తీవ్రతను జఠిలం చేసుకుంటారన్నారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోగాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనలు సలహాలను తీసుకుని సకాలంలో తగు వైద్యసేవలు పొందాలన్నారు. తద్వారా సత్ఫలితాలు పొందవచ్చని సూచించారు. ప్రజా రోగ్య పరిరక్షణకై ప్రభుత్వాలు అందిస్తున్న సేవలతోపాటు సమాజంలో అరోగ్యం పట్ల అవగాహన ఉన్నవారు సామాజిక సేవా కార్యక్రమాలను అందిచాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షనకై జస్టిస్ కొండా మాదవరెడ్డి ఫౌడేషన్ ప్రత్యేక ప్రాదాన్యత ఇస్తుందని సూచించారు. ప్రజలు నాటు వైద్యానికి దూరంగా ఉండాలని పుష్టికరమైన అహారాన్ని తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు రోజు శారీరక వ్యాయామాన్ని పొందుతారని దానిద్వారా ప్రజలు సాద్యమైనమేరకు మంచి అరోగ్యాన్ని పొందే అవకాశాలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా అరుందతి, డా సంతోష్, డా సయ్యద్, తోపాటు వైద్యసిబ్బంది, నాయకులు బిజెపి నియోజకవర్గం ఇన్‌చార్జి ఎల్మటి దేవేందర్‌రెడ్డి, కొంతం జంగారెడ్డి, కె సుదాకర్‌రెడ్డి, యస్ భూమిరెడ్డి, కె చెన్నారెడ్డి, ఎల్మటి అశోక్‌రెడ్డి, మల్లారెడ్డి, బండ రామంజి, బాబురావు, శ్రీశైలం, కె సందీప్, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



నాగసమందర్‌లో సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న అనన్య

## సమస్యల పరిష్కారానికి కృషి : అనన్య

**ధారూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ధారూ రోస్టేషన్ డీకే తండాలో రూ.10 లక్షలు, కుమ్మరిపల్లిలో రూ.5 లక్షలు, ధారూర్‌లో రూ.10లక్షలు, నాగసమందర్‌లో 10 లక్షలతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో భాగంగా గ్రామాలలో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన సమస్య లను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అదుకు ప్రభుత్వం నుంచి అధికంగా నిధులు మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు విజయభాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వైస్ అధ్యక్షుడు ము జఫర్, నాయకులు బాబాఖాన్, యూనుస్, అశోక్, బుజ్యయ్య గౌడ్ రా జేష్ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 4,(ప్రభాతవార్త):** యువకులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రిమియమ్ లీగ్ సిజన్ 4క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా క్రిడాకారులతో కరచాలం కలుపుతు శుభాకాంక్షలు తెలిఎపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడల వల్లన అనేక లాభాలు ఉన్నాయని ఆయన అన్నారు. క్రిడాకారులలో స్నేహబందం ఎక్కువగా ఉంటుందని ఆయన పెర్కొన్నారు. వేరు వేరు ప్రాంతాలకు చెందిన వారు సైతం ఒకే ప్రాంతానికి చెందిన వారిలా ఉంటారని ఆయన తెలిపారు. క్రిడల వల్లన దేహ దారుడ్యంతో పాటు మానసిక ప్రశాంతత లబిస్తుందని ఆయన పెర్కొన్నారు. గెలుపు ఓటములను సమానంగ చూడాలని ఆయన క్రిడాకారులకు తెలిపారు. ఓటమి గెలుపుకు నాంది పలుకుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యానారాయణరెడ్డి, మాజి వైస్ ఎంపిపి చంద్రబాబుగౌడ్, అశోక్, బెక్కం గిరిధర్‌గోపాల్, బెక్కం శశిధర్, నర్సింహులు,యాదయ్య, బాల్‌రాజు. చందునాయక్, మంగ్యానాయక్, అన్వర్, శ్రీను, అంజనేయులు, భరత్ పాల్గొన్నారు.

## రేపు బిఆర్ఎస్ పార్టీ విస్తృస్థాయి సమావేశం

**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్**

**- హాజరుకానున్న మాజీ మంత్రి కేటిఆర్**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రేపు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిచనున్నట్లు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్య క్షులు మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజి మంత్రి కేటిఆ ర్‌తో పాటు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుం డి 25 మంది ముఖ్య కార్యకర్తలు, మున్సి పాలిటీలోని ప్రతి వార్డు నుండి 20మంది ముఖ్యకార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

## 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ఏలమోని స్వప్న, సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ**



దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ కారపత్రాన్ని చూపిస్తున్న దృష్యం

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బిజెపి అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కూలీలకు వ్యతిరేఖంగా ఈ నెల 16న తల పెట్టిన దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణం బంద్‌ను జయప్రదం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఏలమోని స్వప్న, సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు కనీస వేతనాలు ఇచ్చి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. మార్కెట్‌లో కోడి గుడ్డు ధర రూ.7.30పైసలుగా ఉండగా ప్రభుత్వం మాత్రం రూ.5 ఇస్తుందని దీంతో కార్మికులకు ప్రతి నెల రూ.2వేల నుండి 3వేల భారం పడుతుందని అవేదన వ్యక్తం చేసారు. పెరిగిన ధరలకు అనుగూణంగా కూరగాయల బిల్లులు పెంచాలని అదేవిదంగా ప్రతి నెల 5వ తేదీ లోపు మెస్ బిల్లులు, జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కోశాధికారి సరిత, మండల నాయకురాళ్లు అలివేలు, స్వాతి, రంగమ్మ, జంగమ్మ, రాజమ్మ, అండాలు తదితరులున్నారు.

**యాచారం మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లిలో..**

**యాచారం ఫిబ్రవరి4,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని సిఐటియు,రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు.ఆదివారం యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో సిఐటియు,రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వరనయంలో 16న జరిగే గ్రామీణ బంద్‌కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు రైతు సంఘం మండల అధ్యక్షుడు తావు నాయక్,సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కందుల శ్రీరాములు పాల్గొని మాట్లాడారు. మాజీ సర్పంచ్ కేశయ నాయక్, వార్డుమెంబర్ యాట శ్రీనివాస్,లాలు సరోజ,లలిత,కిషన్,బిక్కు రాము,రైతులు వ్యవసాయ కూలీలు,కార్మికులు పాల్గొన్నారు



బంద్‌కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

## నిజాం షుగర్స్ లిమిటెడ్ పునరుద్ధరణపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:**
నిజాం షుగర్స్ లిమిటెడ్ పునరుద్ధరణపై ఆదివారం సచివాలయం లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, మైనంపల్లి రోహిత్, మాజీ మంత్రి చంద్రశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రిక అందజేత



మాజీ మంత్రి హరీష్‌రావుకు సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రికను అందజేస్తు దృశ్యం

**వెల్దుర్తి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:**
మాసాయిపేట మండలం రామంతాపూర్ తండాలో ఈ నెల 15న తేదీన సంత్ సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరుగు తుందని తండా మాజీ సర్పంచ్ గోపి నాయక్ తెలిపారు. ఆదివారం సంత్ సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని హాజరు కావాల ని కోరుతూ మాజీ మంత్రి హరీష్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలకు మాసాయిపేట, రామంతాపూర్ తండా నాయకులు ఆహ్వాన పత్రికలను అందజే శారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోపి నాయక్, నాగరా జు, మధుసూదన్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు చంద్రా గౌడ్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## అంతర్జాతీయ డాక్టర్‌ను సన్మానించిన సుబ్రమణ్యం



డాక్టర్ పట్టిహిల్‌ను సన్మానిస్తున్న డాక్టర్ సుబ్రమణ్యం

**శివ్వంపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పట్టిహిల్ ఆదివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి రావడం జరిగింది. హైదరా బాద్ నగరానికి వచ్చిన లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పట్టిహిల్‌ను డాక్టర్ వి. సుబ్రమణ్యం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. శివ్వంపే ట మండలం దొంతి గ్రామానికి చెందిన డాక్టర్ సుబ్రమణ్యం బాలానగర్ ఇలైట్ అధ్యక్షులుగా కొనసాగుతున్న విషయం తెలిసిం దే. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షురాలు పట్టిహిల్ మాట్లాడుతూ బాలానగర్ లయన్స్ క్లబ్ ఇలైట్ ఆధ్వర్యం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్రమణ్యం ఆమె ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో ఇండియాకు వస్తానని అందు లో భాగంగా శివ్వంపేట మండల పరిధిలోని దొంతి గ్రామంలో పర్యటిస్తానని, అక్కడ జరుగుతున్న సేవా కార్యక్రమాలను చూస్తా నని ఆమె అభిప్రాయపడ్డారు. అనంతరం హైదరాబాద్ వచ్చిన సందర్భంగా బాలానగర్ లయన్స్ క్లబ్ ఇలైట్ ఆధ్వర్యంలో డాక్టర్ సుబ్రమణ్యం పట్టిహిల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో అంతర్జాతీయ డైరెక్టర్ బాబూరావు, మాజీ డైరెక్టర్ సునీల్ కుమార్, ప్రాంతీయ నాయకులు దీపక్ భట్టాచారి పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నియామకం పత్రాలు అందుకుంటున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాళ్లకుంట కాలనీ పద్మశాలి సంఘకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా గోనె కృష్ణహరి, ఉపాధ్యక్షులుగా వేముల దేవదాస్, ప్రధాన కార్యదర్శిగా అరగొండ మల్లేశం, సహాయ కార్యదర్శిగా పుట్ట గణేష్, కోశాధికారిగా ఎర్రగుం ట నరేందర్‌లు గెలుపొందారు. ఎన్నికలో గెలుపొందిన విజేతలకు ఎన్నికల అధికారి గాలిపల్లి జగదీశ్వర్ నియామకం పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా ఎన్నికలో గెలుపొందిన నూతన కార్యవర్గా నికి సంఘం ప్రతినిధులు, సభ్యులు అభినందనలు తెలిపారు.

## షోటకన్ కరాటే టోర్నమెంటుకు సిద్దిపేట విద్యార్థుల ఎంపిక



షోటకన్ కరాటే టోర్నమెంట్‌కు ఎంపికన చిన్నారులు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**
నల్గొండలో ఈనెల 11న శివఅంజనేయ గార్డెన్‌లో జరిగే 9వ తెలం గాణ రాష్ట్ర స్థాయి షోటకన్ కరాటే టోర్నమెంట్‌కు సిద్దిపేట నుంచి 45 మంది కరాటే చిన్నారులు ఎంపికైనట్లు కరాటే మాస్టర్ భాగ్య రాజ్ తెలిపారు. కరాటే టోర్నమెంట్‌కు ఎన్నికన చిన్నారులకు సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో కరాటే శిక్షణ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. టోర్నమెంట్‌కు ఎన్నికైన చిన్నారులకు సౌత్ ఇండియ చీఫ్ ఎక్స మినర్ రాపోల్ సుదర్శన్, సిద్దిపేట జిల్లా చీఫ్ రాచకొండ అంజనేయులు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపా రు. కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ కోచ్ శ్రీధర్, కీర్తన, తేజస్విన్, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** వివాహిత మహిళ చాకలి నరసమ్మ (54) అదృశ్యమైన సంఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోనిసాయి కృపనగర్‌లో చోటు చేసుకుంది. పట్టణ ఎస్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 1వ తారీఖున సంసార విషయంలో చిన్న పాటి తగాద ఏర్పడంతో ఉదయం 11.30 గంటలకు నరసమ్మ ఇంట్లో ఎవరికి చెప్పా పెట్టకుండా వెళ్లిపోయిందన్నారు. చాలకి నరసమ్మ గుర్తించి కుటుంబ సభ్యులు బంధువులు, సన్నిహితుల వద్ద వెతికినా ఆచూకి కానరాకపోవడంతో చాకలి నరసమ్మ భర్త జనార్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. నరసమ్మ ఆచూకి కానవస్తే పట్టణ పోలీసు ఠాణాలో(08455-276333)కి సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట

**-ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**
**-ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యయాదవ్**



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యయాదవ్

**గజ్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):**
ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యయాదవ్ పేర్కొన్నారు. ఆదివా రం జగదేవ్‌పూర్ మండలం కొండపోచమ్మ దేవాలయానికి విచ్చేసి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న దేవస్థానంలో రూ.7 కోట్ల దుబారా ఖర్చు చేశారని, గత తెలంగాణ ప్రభుత్వం ఏ పని చేసినా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతామని బిఆర్ఎస్ నాయకులు అంటున్నారని, కాంగ్రెస్ ప్రభు త్వాన్ని కూల్చే దమ్ము వారికి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడితే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ప్రజలకు ఏమి కావాలో సిఎం రేవంత్‌రెడ్డికి తెలుసని, గతంలో కళ్యాణలక్ష్మి, రైతుబంధు పథకాలకు అనుగుణంగా రైతుభరోసా పథకాన్ని ప్రవే శపెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారిస్తుందని, ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజల సంక్షేమం కోసమే పనిచ ేస్తుందన్నారు. యాదాద్రిని సైతం మరింత అభివృద్ధి చేస్తామని, అలాగే రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల అభివృద్ధి కొరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆయన వెంట యాదవ సంఘం నేతలు పాల్గొన్నారు.

# గత పొరపాట్లను సరిదిద్దుకుంటూ సైనికుల్లా పనిచేయాలి

**-ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్**




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్, ఫిబ్రవరి4, ప్రభాతవార్త**
హుస్నాబాద్ నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ ప్రతీ కార్యకర్త వచ్చే పార్లమెంట్ కరీంనగర్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ గెలుపుకోసం సైనికుల్లా పని చేయాలని హు స్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాపాలనలో జరుగుతున్న నిర్లక్ష్యం అమలు కాని పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. అలాగే హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మెన్ మారంపల్లి సుధీర్‌కుమార్‌కు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని పార్టీ అధినాయకత్వాన్ని కోరుతూ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జడ్పి చైర్మెన్ సుధీర్‌కుమార్, హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్, అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మీబీలునాయక్, మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు వంగ వెంకటరామిరెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు పెసరు సాంబరాజు. ఆవుల మహేందర్, పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎర్రల కిరణ్**



విద్యార్థులతో మాట్లాడుతున్న సిఐ ఎర్రల కిరణ్

**హుస్నాబాద్, ఫిబ్రవరి4, ప్రభాతవార్త**
హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల ప్రజలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ సిఐ ఎర్రల కిర ణ్ అన్నారు. ఆదివారం ఆయన కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సర్కిల్‌లో అపరిచితులు అనుమానస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు గత కొద్ది రోజులుగా హుస్నాబాద్‌లో దొంగ తనాలు జరుగుతున్న నేపథ్యంలో ఇక నుండి ఎలాంటి దొంగ తనాలు జర గకుండా చర్యలు తీసుకోవాలని, పాత నేరస్థుల కదలికపై నిఘా ఉంచాలని ఎస్ఐ లకు ఆదేశాలిచ్చారు. అనుమానితులను గర్తించేందుకు అధునాతన టెక్నాలజీ పాపి లాన్ సాఫ్ట్‌వేర్ సహాయంతో తనిఖీలు చేస్తున్నామని, పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ విస్తృతం చేశామన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు.

**-విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : సిఐ**

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సిఐ ఎర్రల కిరణ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని గిరిజన విద్యార్థుల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు నాషనం చేసుకోవద్దన్నారు. వయసు ప్రభావంతో క్షణికావేశంలో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. ప్రతీ విద్యార్థి క్రమశిక్షణ గల జీవితాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. కష్టపడి వారిని చదివిస్తున్న తల్లితండ్రుల ఆకాంక్షలను నిలబెట్టేలా వ్యవహరించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు, మధ్యపానానికి దూరంగా ఉండాలని అలాంటి చట్ట వ్యతిరేఖ పనులు కంటబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# మాజీ మంత్రి హరీష్‌రావు కారణంగానే అభివృద్ధిలో మెదక్ వెనుకంజ

**-ఎమ్మెల్యే రోహిత్‌రావుపై అనవసర ఆరోపణలు చేయడం తగదు**
**-టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు

**రామాయంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తండాల్లో సిసి రోడ్ల నిర్మాణం కోసం కోటి 50 లక్షలు నిధులు ఎమ్మెల్యే రోహిత్‌రావు మంజూరు చేయించడం జరిగిందని టీపీసీ సీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు తెలిపారు. మెదక్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఎంతో కృషిచేసి నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయంఅన్నారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధిలో కుంటు పడడానికి కారణం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు కారణమని ఆయన ఆరోపించారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావుపై కొందరు అనుచిత వ్యాఖ్య లు చేస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్తామన్నారు. నియోజకవర్గ అభివృ ద్ధితో పాటు పార్టీని బలోపేతం చేయడానికి సిద్దిపేటలో మల్కాజిగిరి మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు పార్టీ కార్యాల యం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. మెదక్ నియో జకవర్గంలో హరీష్‌రావు ఎక్కడ పర్యటించిన అడ్డుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రమేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అల్లాడి వెంకటి తదితరులు ఉన్నారు.

## రక్తదానం, అవయవ దానాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి

**-లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ పట్టిహిల్**



లయన్ రాజశేఖర్‌రెడ్డి రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రామాయంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**
రకతదానము, అవయవదానం ఆపదలో ఉన్నవారికి ప్రాణదానంతో సమానమని లయ న్స్ అంతర్జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ పట్టిహిల్ అన్నారు. గత రెండు దశాబ్దాలకు పైగా లయన్స్ క్లబ్‌ల ద్వారా, రెడ్‌క్రాస్ ద్వారా రక్త, అవయవ దానాలకు ప్రచారానికి అవగాహన కల్పించడానికి విస్తృత కృషి చేస్తున్న లయన్స్‌క్లబ్ రామాయంపేట చార్టర్ సభ్యులు, ప్రస్తుత జిల్లా చైర్మెన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి రూపొందించిన రక్త, అవయవదాన గోడపత్రికను హైదరాబాదులోని కే.ఎల్.ఎం ప్రసాద్ ఆడిటో రియంలో జరగింది. అనంతరం క్యాన్సర్ అవగాహన సెమినార్లో ముఖ్యఅతిథిగా విచ్చేసి రాజశేఖర్‌రెడ్డిని అభినందించారు. కాగా రాజశేఖర్‌రెడ్డి స్వయంగా 52 మార్లు రక్తదానము చేసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్లు నరసింహన్, శ్రీమతి డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌ల ద్వారా అవార్డులు కూడా తీసుకోవడం ప్రశంసనీయం. ఈ సంద ర్భంగా లయన్స్ అంతర్జాతీయ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లా డుతూ లయన్స్ జిల్లా 320-డి పక్షాన పలు రక్తదాన శిబిరంలను రక్త, అవయవ దాన ప్రాముఖ్యతను, ప్రచారాలను, స్కూల్, కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృ త్వ పోటీలు, ర్యాలీల, సెమినార్లను నిర్వహించి, మెదక్ జిల్లాలోనే కాకుండా తెలంగా ణలోని లయన్స్ క్లబ్బులకు గోడ పత్రికల, డోర్‌స్టిక్కర్‌ల ద్వారా అవగాహన కల్పిస్తూ, తీవ్ర ప్రచారానికి కృషి చేస్తున్న లయన్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్ ఆర్.సునీల్‌కుమార్ పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్, లయన్ చిట్టి ప్రకాష్‌రావు పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్, లయన్ టి.మోహన్‌రావు కౌన్సిల్ చైర్‌పర్సన్, లయన్ పి.బసవేశ్వరరావు, లయన్ జి.శ్రీనివాస్, లయన్ బివి. బన్సాల్, లయన్ డాక్టర్ టి.వి.పి. చారి, లయన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, లయన్ గంప రమేష్, లయన్ ఓబుల్‌రెడ్డిలు విడుదలకు సహకరించగా, లయన్ నగేష్ పంపా టి, లయన్ ఏ. అమర్నాథ్ రావు, లయన్ ఎం.నాగరాజు, లయన్ కె. సూర్యనా రాయణ, లయన్ ఈ.వి. రమణ, లయన్ మర్రి ప్రవీన్, లయన్ ఆనపల్లి శ్రీధర్, లయన్ జగన్మోహన్‌రెడ్డి, లయన్ రామమనోహర్, లయన్ విజయరంగాలు గోడపత్రి కల ద్వారా రక్త, అవయవదానముల విశిష్టతలను తెలియజేయడం అభినందనీయమని రాజశేఖర్‌రెడ్డిని ప్రశంసించారు.

## జాతరకు వేళాయే....కమిటీ లేదాయే ..!

**-తెలంగాణ నూతన ప్రభుత్వంలో ఇంతవరకు నియమించని ఆలయ కమిటీ**

**హుస్నాబాద్, ఫిబ్రవరి4, ప్రభాతవార్త**
హుస్నాబాద్ పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగే జాతరకు సమ యం ఆసన్నమవుతున్నా ఇంతవరకు ఆలయకమిటీని నూతన సభ్యులను నియమించకపోవడంపై ఆశావహులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గత ప్రభు త్వంలో చిరివరకు కొనసాగిన పూదరి రవిందర్‌గౌడ్ ప్రసుత్తం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆలయకమిటీ రేణుకాఎల్లమ్మ దేవాలయ కమిటీ నామినేటెడ్ పదవికి పలువురు పోటీ పడుతున్నారు. అయినా ఇంత వరకు నామినేటెడ్ పదవిని ప్రభుత్వం నియమించలేదు. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ ఎల్లమ్మ జాతర ఈ ఏడు ఏప్రిల్ లేదా మాసంలో ఆరంభ మవుతుంది. ఇందుకోసం ఆలయ ప్రాంగణంలో దుకాణాల సముదాయాలు, తదితర ఏర్పాట్లను ఆలయ కమిటీ చూసుకోవాల్సి ఉంటుంది. హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయ కమిటీ ఆలయ పాలకవర్గాన్ని సీనియర్ కాంగ్రెస్‌నా యకు లకు కట్టబెట్టాలని పలువురు నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ తోట మహేష్

**హుస్నాబాద్, ఫిబ్రవరి4, ప్రభాతవవార్త**
హుస్నాబాద్ మండలంలో అక్రమంగా ఇపుక రవాణా చేస్తే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ తోట మహేష్ అన్నారు. ఆదివారం రోజు న మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవా ణా చేస్తున్న 5 ట్రాక్టర్‌లను పట్టుకుని సీజ్ చేసి మైనింగ్ అధికారులకు అప్పగించారు. అనుమతి లేకుండా మండలంలో ఇసుక, మట్టి లాంటివి తరలిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.



ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసిన దృశ్య

## మాల మహానాడు దర్పల్లి గ్రామ అధ్యక్షుడిగా ప్రవీణ్



మాల మహానాడు అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రవీణ్

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
మాల మహానాడు దర్పల్లి గ్రామ అధ్యక్షుడిగా చింతకుంట ప్రవీణ్ ఎన్నికైనట్లు మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు నంది సురేష్ తెలిపారు. అధ్యక్షుడి గా ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా మాదరం ఉదయ్‌కిరణ్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మాసాయిపేట బ్యాగ రి స్వామి, కార్యదర్శులు ఆడపడుచు నాగరాజు, మల్లరమేష్, గడ్డం గోపాల్, బందేల మహిపాల్, గోగుల రమేష్, ధనరాజ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**హవేళిఘనపూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
హవేలీఘనపూర్ మండలంలో ఆదివారం నాడు కుచన్‌పల్లి గ్రామ శివారులో పేకాట స్థావరాలపై హవేలీ ఘనపూర్ ఏఎస్ఐ రాజు స్పెషల్ టీం ఆర్ఎస్ఐ సుబాష్‌తో కలిసి దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారం ప్రకారం పేకాట స్థావరం పై మూకుమ్మడిగా దాడి నిర్వహించారు. అందులో కుచన్‌పల్లి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారని హవేలీఘనపూర్ ఏఎస్ఐ రాజు తెలిపారు. వారి వద్ద నుండి 16050 రుపాయలు నగదు దొరికాయని నిందితులను సోమవారం నాడు కోర్టుకు హాజరుపరుస్తామని తెలిపారు.

## అంబేద్కర్ జిల్లా అధ్యక్షుడిగా రామచంద్రం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ముత్తిగళ్ళ రామచంద్రం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు కిషన్, మైనార్టీ విభాగం షేక్ అబ్దుల్ అజీజ్‌లు తెలిపారు. జిల్లా కార్యదర్శిగా మన్నే బాలస్వామి, జిల్లా ఉపాధ్యక్షులుగా నీరుడి బాలరాజ్, కంబాల పోచయ్య, మెదక్ పట్టణ విభాగం అధ్యక్షులుగా తోట సైదులు ఎన్నికయ్యారని తెలిపారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం



నర్సన్నపేట గ్రామ తాజా మాజీ పాలకవర్గాన్ని సన్మానించిన నేతలు

**మర్కుక్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గానికి ఆదివారం గ్రామస్తులు, జెడ్పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఎంపిటిసి నరేందర్‌ల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్స రాలుగా పాలకవర్గం, సర్పంచ్, ఉపసర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి ఎంతగానో సహకరించారని వారిని అభినందించారు. పదవీకాలం ముగియడంతో పాలకవర్గ సభ్యులందరిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పదవిలో ఉన్నా లేకున్నా గ్రామాభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దర్జీలకు ఉపాధి అవకాశం కల్పించాలి

**గజ్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):**
కాంగ్రెస్ ప్రభుత్వం దర్జీలకు ఉపాధి అవకాశం కల్పించాలని మేర సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బిస్కిన్‌బాబు, ప్రధాన కార్యదర్శి గూడూరు మల్లేశం లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని మేర సంఘం కార్యాలయంలో దర్జి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నికల నిర్వా హకులు పొడిశెట్టి శ్రీనివాస్, గంధం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షునిగా బిస్కిన్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా గూడూరు మల్లేశం, ఉపాధ్యక్షునిగా దీకొండ బాలరాజు, క్యాషియర్‌గా శ్రీనివాస్, గజ్వేల్ మండల అధ్యక్షునిగా పెండ్యాల బాలకిషన్, జగదేవ్‌పూర్ మండల అధ్యక్షు నిగా ధనుంజయ్, వర్గల్ మండల అధ్యక్షునిగా భాస్కర్, మర్కుక్ మండల అధ్యక్షునిగా నాగరాజు, ములుగు మండల అధ్యక్షునిగా స్వామి, కొండపాక మండల అధ్యక్షునిగా ధినేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియోజ కవర్గ అధ్యక్షుడు బిస్కిన్‌బాబు మాట్లాడుతూ రెడిమేడ్ దుస్తుల వల్ల దర్జీలకు ఉపాధి లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసం స్థల్లో విద్యార్థులకు యూనిఫాం కుట్టే ఉపాధి కల్పించాలని, దర్జీలకు ఆరోగ్య బీమాతో పాటు ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. దర్జీల ఉపాధి కోసం సబ్సిడీ తో కూడిన రుణాలను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో మేర సంఘం భవనం నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## కొండపోచమ్మను దర్శించుకున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్ దంపతులు



కొండపోచమ్మను దర్శించుకుంటున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్ దంపతులు

**గజ్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని కొండపోచమ్మ అమ్మవారిని ఆదివారం మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దంపతులు దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఒడిబియ్యం, చీర సమర్పించి పూజలు నిర్వహించారు. అంతకు ముందు కొండపోచమ్మ ఆలయ పురోహి తులు తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానించారు.

## టిజేఎస్ పార్టీలో వివిధ పార్టీల నాయకులు చేరిక



టిజేఎస్‌లో చేరిన వారితో ప్రొఫెసర్ కోదండరాం

**గజ్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):**
సిద్దిపేట జిల్లాలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం తెలంగాణ జన సమితి పార్టీలో జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి ఆధ్వర్యంలో హైద్రాబా ద్‌లోని పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ప్రొఫెసర్ కోదండరాం కండు వాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిజేఎస్ నాయకులు శ్రీనివా స్, యాదగిరి, శ్రీనివాస్, పప్పీ, స్వామి, అమోద్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ కస్తూర్బాలో వాయిస్ 4 గర్ల్

**-పాఠశాల స్పెషలాఫిసర్ రూబీనా పర్వీన్**



న్యాల్‌కల్ కస్తూర్బా పాఠశాలలో వాయిస్ 4 గర్ల్స్‌లో పాల్గొన్న విద్యార్థినులు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో హర్ వాయిస్ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రూబీనా పర్వీన్ మాట్లాడుతూ షెడ్యూడల్డ్ తెగల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఎన్‌జిఓ వాయిస్ 4 గర్ల్స్‌ను స్థాపించారని, పాఠశాలలో 10 రోజుల పాటు హర్ వాయిస్ కాన్యపులు నిర్వహిస్తున్నామన్నారు. శిబిరంలో బాలికలు యుక్త వయసు, రుతు క్రమ ఆరోగ్యం, ప్రాథమిక హక్కులు, హింస గుర్తించి తెలుసుకుంటారన్నారు. సంస్కృతి, సమాజం నిర్దేశించినట్లుగా బలం, అందం, లింగం యొక్క ప్రమాణాలను ఆత్మపరిశీలన చేసుకోవడానికి ప్రోత్సాహిస్తారన్నారు. విద్యార్థినులకు సరైన జ్ఞానం, నైపుణ్యాలను అందించినప్పుడే అమ్మాయిలు తమ జీవితాలను, వారి చుట్టూ ఉన్న వ్యక్తులను మార్చగలగుతారన్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## మండలంలో ఇంటింటికి రాములోరి ప్రసాదం



అయోధ్య శ్రీరాముల వారి ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న బిజెపి నేత ఓంకార్ యాదవ్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలోని శ్రీ రాముల వారి ప్రసాదాన్ని మండలంలోని ఇంటింకి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పంపిణి చేస్తున్నారు. అయోధ్య నుంచి పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి శ్రీరాముల వారి ప్రసాదం సరఫరా కాగా పంపిణి కార్యక్రమాన్ని ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), మహంత్ డాక్టర్ సిద్దేశ్వర స్వామిలు జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు పంపిణి చేశారు. శ్రీ రాములోరి ప్రసాదం మండలానికి చేరుకోగా ఆయా గ్రామాలకు బిజెపి నాయకులు సరఫరా చేయగా గ్రామాల్లో పార్టీ నాయకులు, హిందు సమాజం అభిమానులు ఇంటింటికి తిరుగతూ ప్రసాదాన్ని పంపిణి చేశారు.

### ఎంఎన్‌ఆర్ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు



ఎంఎన్‌ఆర్ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సును ప్రారంభిస్తున్న న్యాయమూర్తి

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవంను పురష్కరించుకుని ఎంఎన్‌ఆర్ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి మాతురి గిరిజ ప్రియదర్శిని హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాతురి గిరిజ ప్రియదర్శిని, ప్రభాకర్ రావులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా న్యాయం అందించడానికి, ఆడవారికి విద్యార్థినులకు కావాల్సిన న్యా సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ సిద్దంగా ఉంటుందన్నారు. ఉచితంగా న్యాయ సహాయం అందుకునేం దుకు బాధితులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయానిన సంప్రదించాలన్నారు. మహిళలు అన్ని చట్టాలపై అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. గృహ హింస, వరకట్న నిషేద చట్టం, ఫోక్సో చట్టం, మహిళ సాధికారత చట్టాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అదరపు జిల్లా న్యాయమూర్తులు సుదర్శన్, సునీత రవీంద్రారెడ్డి, జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి, అదనపు కలెక్టర్ మాధురి, ఎంఎన్‌పికళాశాల వైస్ చైర్మన్ రవివర్మ, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వి మహేష్, సీనియర్ సివిల్ జడ్జీలు రాధకృష్ణాచౌహాన్, హనుమంతరావు, జూనియర్ సివిల్ జడ్జీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన గుండె పదిలంపై అవగాహన

**-బిజెపి నేత పులిమామిడి రాజు**



మన గుండె పదిలం అవగాహన కార్యక్రమంలో బిజెపి నేత పులిమామిడి రాజు

**సదాశివపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మన గుండె పదిలంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామడి రాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అప్పటి వరకు ఆరోగ్యంగా అందరితో కలిసి ఉంటూ అప్పటికప్పుడు గుండెపోటుకు గురైనిండు ప్రాణాలను వదులుకుంటున్న సంఘటనలు నిత్యం చూస్తూ, వింటూ ఉన్నామని విచారం వ్యక్తం చేశారు. ఆధునిక కాలంలో అనారోగ్యకరమైన జీవన శైలి కారణంగానే గుండెపోటులు వస్తున్నట్లు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకుకోవడం, జబ్బులు దరిచేయకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. మధ్యానికి, సిగరేటుకు దూరంగా ఉండటం, ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవడం, నిత్యం కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించడం, బరువు తగ్గడం, రక్త పోటు అదుపులో ఉంచుకోవడం, కొలస్ట్రాల్ పెరగకుండా చూసుకోవడం, రక్తంలోగ్లూకోజును తగ్గించుకోవడం లాంటి విషయాల్లో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతకు ముందు కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా హాజరైన పులిమామిడి రాజును ఘనంగా సత్కరించారు.

# దుర్గమ్మ సన్నిధిలో భక్తుల సందడి



పూజలందుకుంటున్న వనదుర్గమ్మ దృశ్యం



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**పవన్నపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకోడంతో ఆలయ పరిసరాలు అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగాయ. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి, ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్ కుమార్, ప్రతాప్‌రెడ్డి, తోట నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్ తదితరులు తగు సౌకర్యాలు, ఏర్పాట్లు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ పండితులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్‌ఐ ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేశారు.

# మండల స్థాయిలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**-నేడు జహీరాబాద్‌లో టోర్ని ఫైనల్ మ్యాచ్**



రంజోల్‌లో మండల స్థాయి టోర్ని విజేత జట్టుకు కప్పును అందచేస్తున్న ఉజ్వల్‌రెడ్డి

**జహీరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగిన మండల స్థాయి క్రికెట్ టౌర్నమెంట్ పోటలు ఆదివారంతో ముగిసాయి. మండల స్థాయిలో ప్రతిభ చాటిన (టోర్ని విజేత జట్లు) జట్లు సోమవారం పట్టణంలోని బగారెడ్డి స్టేడియంలో నిర్వహించే నియోజకవర్గ స్థాయిలో పోటీ పడనున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి క్రీడాకారులను ప్రోత్సాహించాలన్న ఉద్దేశంతో క్రికెట్ టౌర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో నిర్వహించి పోటీల్లో 150 జట్లు పాల్గొన్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు, ఎంపిపి అధ్యక్షులు, జడ్పీటిసి సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

**-నేడు బాగారెడ్డి స్టేడియంలో ఫైనల్ మ్యాచ్...**

ఈ నెల 5వ తారీఖున జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్లతో తురి పోరును నిర్వహిస్తున్నట్లు ఉజ్వల్‌రెడ్డి పేర్కొన్నారు. డే అండ్ నైట్ జరిగే టోర్నమెంట్‌లో ఫైనల్ విజేత జట్టుకు 2 లక్షల రూపాయలు, రన్నర్ జట్టుకు 1 లక్షల రూపాయల నగదుతో పాటు కప్పులను అందచేస్తామన్నారు.

# అగని ఇథనాయిల్ కర్మగారం ఏర్పాటు...ఆందోళనలో గ్రామస్తులు



బోరు బావి పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

**బెజ్జంకి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** గత కొద్ది రోజులుగా గుగ్గిళ్ల గ్రామంలో ఇథనాయిల్ కర్మగారం ఏర్పాటు నిలిపి వేయాలని గ్రామస్తులు ధర్నాలు, నిరసనలు చేపడుతున్న చాప కింద నీరులా ఇథనాయిల్ యాజమాన్యం నిర్మాణంలో భాగంగా ఒక్కొక్క పనిని చేపడుతునే ఉన్నారు.ఎన్నికల ముందు గ్రామ పంచాయతీ ఎదుట గ్రామస్థులు బైటాయించి నిరసన వ్యక్తం చేసిన సమయంలో డిఎల్‌పివో గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి అధికారులకు నివేదిక అందిస్తామని చెప్పి రోజులు గడుస్తున్న పై అధికారుల నుంచి కర్మగారం నిలిపివేయాలని ప్రతిపాదనలు, రాకపోగ ఇటీవల సదరు ఇథనాయిల్ యజమాన్యం విద్యుత్ పనులు చేపట్టడంతో అ పనులను అడ్డుకొని గ్రామస్తులు బెజ్జ ంకి క్రాసింగ్ వద్ద గల రాజీవ్ రహదారిపై బైటాయించి నిరసన వ్యక్తం చేయగా పోలీసు అధికారులు స్పందించి కంపెని యజమాన్యంతో మాట్లాడుతామని మాటిచ్చారని పోలీసుల నుంచి ఎలాంటి సమాచారం లేదని తాజాగా అదివారం ఇథనాయిల్ యజమాన్యం కర్మగారం ఏర్పాటు నిమిత్తం బోరు బావిని తవ్వడంతో గ్రామస్తులు అడ్డుకొని అ బోరు బావిని పూర్తిగా పూడ్చి వేసి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇథనాయిల్ కర్మగారం ఏర్పాటును నిలిపి వేయాలని కంపెనీ ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులను వెనక్కి తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున అందోళన చేపడుతామని గ్రామస్తులు హెచ్చరించారు.

# విద్యార్థులు మూఢనమ్మకాల పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**-సిఐ రంగకృష్ణ, ప్రముఖ డాక్టర్ నర్సింహ్మారెడ్డి**



జనవిజ్ఞాన వేదిక జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ ప్రతిబా పరీక్ష ల్లో విజేతలకు బహుమతులను అంద జేస్తున్న సిఐ రంగ కృష్ణ. డాక్టర్ నర్సింహ్మారెడ్డి. ఎంఈవో తదితరులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 4.ప్రభాతవార్త:** మూఢనమ్మకాలతో ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నందున విద్యార్థులు ప్రజల్లో అవగాహన కల్పించాలని ,శాస్త్రీయ ధృక్పదాన్ని అలవర్చుకొని మంచి సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలని నర్సాపూర్ సిఐ రంగకృష్ణ,ప్రముఖ డాక్టర్ నర్సింహ్మారెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్ లోని లయన్స్ క్లబ్ భవనంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా శాఖ అధ్వర్యలో చెకుముకి సైన్స్ సంబరాల్లో బాగంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ ప్రతిబా పరీక్ష లు నిర్వహించారు.ఈ జిల్లా స్థాయి పోటీ పరీక్షలకు వివిద మండలాల నుండి మండల స్థాయి విజేతలు 20 పాఠశాలలను ఒడి సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి నర్సాపూర్ సిఐ రంగకృష్ణ, ప్రముఖ డాక్టర్ నర్సాంహ్మారెడ్డి లు ముఖ్య తిథులుగా హాజరు కాగా ఎంఈవో బుచ్యానాయక్,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు షఫియోద్దీన్,జెవివి జిల్లా అధ్యక్షులు మోహన్‌రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులా లు పాల్గొన్నారు. ఈసందర్బంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిఐ రంగకృష్ణ, ప్రముఖ డాక్టర్ నర్సింహ్మారెడ్డి లు మాట్లాడుతూ ప్రసుత్తం సమాజంలో మూఢ నమ్మకాల వలన ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఇందుకోసం భావి భారత పౌరులుగా విద్యార్థులు అందరు శాస్త్రీయ దృక్పదాన్ని అలవర్చుకొని తార్కికంగా ఆలోచిస్తు మంచి సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలని సూచించారు.మీరు సంపాదించిన జ్ఞానాన్ని మీ చుట్టుపక్కల వారికి తెలియజేయాలని , మీ పాఠశాలలో నేర్చుకున్న సైన్స్ ఫలాలను సమాజానికి అందజేయాలని వారు కోరారు.ఈ జనవిజ్ఞాన ద్వార నిర్వహిస్తున్న చెకుమకి ప్రతిభా పరీక్షలు విధ్యార్థులకు ఎంతో ఉత్సవాన్ని జ్ఞానాన్ని అందిస్తుందన్నారు.జిల్లా స్థాయి జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షల్లో ప్రథమ స్థానంలో మూడు జట్లు నిలిచాయని నిర్వాహకులు తెలిపారు.ఈ మేరకు ప్రభుత్వ తెలుగు మీడియం క్యాటగిరి నుండి టేక్మాల్ మండలం ధనూర్ జడ్‌పిహెచ్ ఎస్ పాఠశాలకు ,ప్రభుత్వఇంగ్లీష్ మీడియం క్యాటగిరి నుండి హవేళి ఘనపూర్ మండలం నుండి జడ్‌పి హెచ్ఎస్ భూరుగుపల్లి పాఠశాలకు,ప్రైవేటు పాఠశాలల కెటగిరి నుండి తూప్రాన్ మండలం గీతా హై స్కూల్ ల కు ప్రథమ బహుమతుల లబించాయని తెలిపారు. ఈ పాఠశాలల నుండి ప్రతిబా పరీక్షల్లో విజేతలుగా నిలిచిన ఈ పాఠశాలల విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం విఎంఆర్ ఫౌండేషన్ వంగ మహేందర్‌రెడ్డి ఆర్థిక సహాకారంతో నిర్వహించామని తెలిపారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మెదక్ జిల్లా అధ్యక్షులు మోహన్‌రావు,ప్రధాన కార్యదర్శి దేవులా,జిల్లా కోశాధికారి పండరి,జిల్లా బాధ్యులు రమేశ్‌రాజు,చంద్రశేఖర్, కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రావు,సత్యనారాయణ, నాగరాజు, శంకరాచారి, వివిద పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## గొల్లపలిలో ఘనంగా శ్రీమల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు



గొల్లపలిలో ఘనంగా శ్రీమల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ నిర్మాణదాత. బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతులు

**నర్సాపూర్, ఫ్రిబవరి 4.ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోని శ్రీ కేతకీ బ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ నిర్మాణదాత. బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతుల అధ్దర్యంలో ఆదివారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ,వేద పండితులు హరిప్రసాద్‌శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్యన శ్రీ మల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం , పంచామృతాబిషేకం, పత్రి పూజా, నమకం, చమకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హాజరైన భక్తులు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈసందర్భంగా ఆలయ నిర్మాణదాత వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో సర్వ సంపదలతో సంతోషంగా ఉండాలని ఆ మల్లికార్జునస్వామిని వేడుకున్నారు. ఆలయం నిర్మాణం చేపిన్పటినుండి ప్రతి ఆదివారం పర్వదినాల్లో శ్రీ మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతందని తెలిపారు. ఈ మేరకు భక్తులు ప్రజలు ఆ భగవంతుడిని దర్శించుకోని ఆయన కృపకు పాత్రులు కావాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ అసోషియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఓంప్రకాశ్ ఏకగ్రీవ ఎన్నిక

**కౌడిపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పీఆర్‌టీయూ అసోషియన్ రాష్ట్ర అధ్యక్షులుగా కౌడిపల్లి మండల ఉపాధ్యాయులు టి. ఓం ప్రకాశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆదివారం నాడు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షులు, పిసిసి అధికార ప్రతినిథి, మ్యానిఫెస్టో కమీటి అధ్యక్షులు, నిరంతరం ఉపాద్యాయుల సమస్యల పట్ల గత 15 సంవత్సరాలుగా పోరాటం చేస్తు, ఉపాద్యాయులకు అండగా ఉంటున్న గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర ్యంలో ఈ ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచి, తనను రాష్ట్ర అసోషియన్ అధ్యక్షులుగా ఎంపిక చేసిన హర్షవర్ధన్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుండి రాష్ట్రంలోని ఉపాధా ్యయుల సమస్యలను పరిష్కారించుటకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పీఆర్‌టీయూ అసోషియన్ ఉపాధ్యక్షులు గోపు లింబేష్, ఉపాధా ్యయులు తదితరలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధుల మంజూరు

**తొగుట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామాభివృద్ధికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నిధులు మంజూరు చేయించినట్లు మాజీ సర్పంచ్ బుర్ర అనిత నర్సింలు, మాజీ ఎంపిపి గంట రేణుక రవీందర్‌లు తెలిపారు. ముస్లిం కమిటీ హాల్‌కు రూ.10 లక్షలు, ఎస్సీ కమిటీ హాల్‌కు రూ.10 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిధులు మంజూరు చేయించిన నియోజకవర్గం పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రజలు



ఉచిత వైద్య శిబిరంలో రోగులకు కండ్ల అద్దాలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో ఉజ్వల్‌రెడ్డి ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ ఏ చంద్రశేకర్ ప్రారంభించారు. పట్టణంలోని శాంతినగర్ నెంబర్ 5 పాఠశాల ఆవరణలో కిమ్స్, గ్లోబల్ ఐ ఆసుపత్రులచే వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానిని పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి చేరుకున్న 1150 మందిని జనరల్ వైద్యులు, కార్డియాలజీ, గౌనకాలజిస్ట్, ఆర్థోపెడిక్, పిడియాట్రిక్, కంఇ వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను, సలహాలను అందచేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, యన్‌ఎస్‌యుఐ నాయకులు, ఉజ్వలన్న యువసేన నాయకులు పాల్గొన్నారు.

## దత్త భక్తులకు ఘనంగా స్వాగతం



దత్త భక్తులకు స్వాగతం పలుకుతున్న ఢిల్లీ వసంత్ బృంధం

**జహీరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** హైద్రాబాద్ నుంచి మహారాష్ట్రకు బయలుదేరిన శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తులకు జహీరాబాద్‌లో జాతీయ రైతు నేత, బిజెపి నాయకులు, సామాజిక ఉద్యమ కారుడు ఢిల్లీ వసంత్ తన బృంధం సభ్యులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. పట్టణ శివారులోని పస్తాపూర్ అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాద యాత్రీకులకు ఢిల్లీ వసంత్ బృంధం పాదపూజ చేసి మంగళ హారతి అందించి ప్రసాద వితరణ చేశారు. ధర్మకర్త వేణుగోపాల్ పండిత్ బద్రి నారాయణ పంతులు, మాత కుసుమ దేవీలు ప్రజలకు ఆశీర్వచనాలు చేశారు. కార్యక్రమంలో ఢిల్లీ వసంత్‌తో పాటు అశోక్ పాటిల్, మాధవరెడ్డి, విశ్వనాథ్ యాదవ్, జ్యోతి పండాల్, సుధీర్ బండారి, శివ భక్తులు శేఖర్, ప్రవీణ్, మహేష్, రాజు, సురేష్, భూమన్, స్లీవెన్సన్, విష్ణువర్ధన్, అంజి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెల్మెడలో ముదిరాజ్ మహాసభ



సమావేశంలో మాట్లాడుతున్న బానిస నారాయణ

**మునిపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మండలంలోని పెద్ద చెల్మెడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్‌బ్యూరో సభ్యులు బానిసన నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ముదిరాజ్ మహాసభను నిర్వహించారు. ఈ సందర్బంగా బానిస నారాయణ మాట్లాడుతూ ముదిరాజ్ మత్స్యకారులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విచారం వ్యక్తం చేశారు. ముదిరాజ్‌ల ప్రధాన వృత్తి చేపల పెంపకమని గుర్తు చేశారు. వానాకాలంలో చేప పిల్లలను చెరువులోకి వదలాల్సి ఉండగా కాలం పోయాక చేపపిల్లలను వదిలితే అవి ఎలా ఎదుగుతాయని ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఎలాంటి సబ్సిడీ వాహనాలు అందించలేదని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభ్వుం మత్స్యకారులను గుర్తించి వారికి వాహనాలు మంజూరు చేసి ఆదుకోవాలి నారాయణ వినతి చేశారు. కార్యక్రమంలో వట్పల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బాగన్న, సదాశివపేట్ రగుసూదనయ్య, ఓం శాంతి మల్లన్న, లక్ష్మణ్, తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రషర్లను మూసివేయాలి

**-బ్లాస్టింగ్ బాధితుడిని ఆదుకోవాలి**

**-సిపిఎం జిల్ల కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**కంది, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్దనూర్ గ్రామ శివారులోని గుట్టల్లో జిఐ ర్యాంక్ క్రషర్‌ను మూయించేయాలని, యాజమన్యాంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. బ్లాస్టింగ్ మూలంగా గాయపడిని ఎర్దనూర్ గ్రామానికి చెందిన రమావత్ భీముడును ఆదివారం సిపిఎం నాయకులు పరామర్శించారు. ఈ సంరద్బంగా జయరాజు మాట్లాడుతూ నిరుపేద రైతు రమావత్ భీముడిపై బ్లాస్టింగ్ రాళ్లు పడటంతో గాయాలకు గురయ్యాడని, రైతు భీముడు కుటుంబానికి క్రషర్ యజమాని 50లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలన్నారు. భీముడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వినతి చేశారు. గ్రామ శివారులో క్రషింగ్ కొనసాగుతుంటంతో రైతులు తమ వ్యవసాయ పొలాల్లో పనులు చేసుకోలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. క్రషింగ్‌ను మూసివేసి, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జయరాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీనివాషన, నాయకులు కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చందంపేట వాసికి డాక్టరేట్

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామానికి చెందిన వేదశ్రీకి శుక్రవారం నాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను అందించింది. చందపేట గ్రామ వాసి అయిన వేదశ్రీ ఉస్మానియా విశ్వవిద్యాలయం లిటరేచర్ ఆఫ్ హిందీ పీహెచ్‌డిని పూర్తి చేయగా గౌరవ డాక్టరేట్‌ని అందించింది. వేదశ్రీ 2002వ సంవత్సరంలో పదవ తరగతి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియేట్‌ను చిన్నశంకరంపేటలోన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేసుకుంది. అనంతరం ఉన్నత చదువులకు హైదరబాదుకు వెళ్లి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ, పిహెచ్‌డిని పూర్తి చేసింది. ఈ సందర్భంగా పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగరాజు, సత్యనారాయణ, ప్రసాద్,జ్యోతి, శిరీష తదతరులు పాల్గొన్నారు.



హైదరబాద్‌లో వేదశ్రీని సన్మానిస్తున్న పదవతరగతి పూర్వ విద్యార్థులు